
# మావూరి దేవర

గుండం రామచంద్రారెడ్డి




“ఏం రాఘవరెడ్డి మామా! ఈ సారన్నా మనూర్లో దేవర జేద్దాం. మూడేండ్లాయ జెయ్యక. ఆ గంగమ్మ తల్లి కండ్లెర్ర జేచ్చే మనం తట్టుకోలేం. నువ్వేమన్నా అనుకో ఈసారి దేవర జేసి తీరాల్సిందే'' హనుమంతు ఉత్సాహం బట్టలేక ఊరిపెద్ద రాఘవరెడ్డికి విన్నవించుకున్నాడు.

‘‘నిజమే హనుమంతూ! దేవరజెయ్యక మూడేండ్లయ్యింది. ఆ సంగతి నాకూ తెలుసు. కాని ఏంజేచ్చాం. పాతరోజులు పయనమ్మై పోయినాయి. ఒకర్లో ఒకరు లేరు. పిల్లనాయాల్లంతా పెద్దోల్లయి మాట వినకుండా వుండారు. అందులోనూ దేవరంటే సారాయితో పని. సారాయి తాగితే నా కొడుకులు మాటకు మాట రెట్టించుకోని కలబడనైనా కలబడతారు. అందుకే ఆ సంగతి నేను పట్టిచ్చుకోడంలా'' అంటూ రాఘవరెడ్డి మనసులో మాట జెప్పినాడు.

హనుమంతుకు ఇంకా ఇద్దురుముగ్గురు తోడు పలికినారు. వీరారెడ్డి, రామచంద్రుడు, వెంగలరెడ్డి లకు దేవరజెయ్యాలని బలే సంతోసం. ఎట్టాగైనా రాఘవరెడ్డిని ఒప్పించాలని పట్టుదల.

''పిల్లోల్ల సంగతి మాకొదిలెయ్యి మామా. నువ్వుగానిచ్చేది నువ్వుగాని. వాళ్ళను ఎట్టా గదమాయించాలో మేం జూసుకుంటాం'' అంటూ ముగ్గురూ గొంతు కలిపినారు.

''మీరందరూ అవునన్నాక నేను గాదంటే ఏం బాగుంటుంది హనుమంతూ. కానియ్యండి. రేపు దండువారు పుల్లిగాడ్ని పిలిపిచ్చి ఊరంతా చాటింపు జెయ్యమను. ఇంటికొక మనిషి రాముల్దేలం కాడికి రమ్మనండి. మనకుండే భూముల్ను బట్టి, మడవ పారకాన్ని బట్టి ఎకరాకింత చందాలేద్దాం'' అంటూ జెప్పాలకే వీరాడ్డి, రామచంద్రుడు, వెంగలరెడ్డి, హనుమంతులు మనసులోనే ముసి ముసి నవ్వులు నవ్వుకున్నారు.

రాత్రికే దండువారు పుల్లిగాడు వూరంతా చాటింపు వేసినాడు. శనివారం రాత్రికి అందరూ రాముల్దేలం కాడికి రమ్మని జెప్పినాడు.

దేవర జేస్తున్నారనే మాట తెలియగానే అంద రిలో నవ్వు మొహాలు. ఖర్చు దేవుడెరుగు ముందు చేసే మొగోడే కరువైనాడు అనుకుంటూ ముసిలోల్లు గొణుక్కున్నారు.

ఇంటికొక మనిషి వచ్చి రాములోరి గుడికాడ ఆలకూడినారు. ''ఏమ్రా! చెప్పండి. ఈసారి దేవర జెయ్యాలనుకున్నాం. మరి మీ సంగతేందో జెప్పం డి'' అంటూ అందరి మొఖాలూ జూసి అన్నాడు రాఘవరెడ్డి.

ఒకరికొకరు అందరూ మొకాలు జూసుకోని ''నువ్వెట్ట జెబుతే మేమూ అట్నే. మల్లా మాదొక మాటా'' అంటూ అందరూ అన్నారు.

''రేయ్ వెంకట్రాముడూ! పట్టీ కట్టురా. దామాసి పకారం మడవ పారకాన్ని బట్టి చందాలు రాసెయ్. కరువొచ్చింది. ఖర్చులు పెరిగినాయి. అయినా తప్పదు. మూడో ఏడు దాటితే గంగమ్మ తల్లికి మల్లా ఏడేండ్ల దాకా దేవర జెయ్యకూడదు'' అంటూ రాఘవరెడ్డి జెప్పినాడు.

కొత్తపల్లె చానా సిన్న వూరు. అంతా చందా కడితే పధ్నాలుగు వేలొచ్చింది. దాంట్లోనే సర్దుకోని దేవర మాత్రం జెయ్యాల్సిందే. ఖర్చులు మాత్రం శానా వుంటాయి. సారాయి యాభై లీటర్ల జగ్గులు నాలుగు లేందే ఎవరికీ సరిపోదు. శనివారం రాత్రి గంగమ్మను నిలబెట్టినాంచీ, ఎల్లబారి పోయేదాంకా సారాయి లేంది పనిజరగదు. ఇంక గంగమ్మను జేసిన కుమ్మరోడికి, ఎట్టిపనోల్లకు, ఆసాదోల్లకు... ఒకటికాదు.. సారాయితో అలివిగాని పనులు.

దేవర జరుగుతాందంటే ఇంటికో యాట తెచ్చుకోవాల్సిందే. లేకుంటే నామోషి. దేవర కళ వచ్చిందంటే చాలు జీవాలు ఇంటి అరుగుల మీద సూరుకొయ్యలకు వేలాడుతూండే సుంకేసలాకు తింటూ కనిపిస్తంటయి. మొత్తం మీద కొత్తపల్లెలో దేవర జెయ్యడానికి అందరూ ఒప్పుకున్నట్టే.

''ఒరే వెంకట్రాముడూ! యిసారి దున్నపోతు ఖర్చు లేదురా. మూడేండ్ల కిందట్నే ఇంట్లో ఎవరికో బాగలేదని చల్లావాళ్ల లచ్చిమిరెడ్డి గంగమ్మకు మొక్కుబడి వుందని ఒక దున్నపోతుని ఊరిమిందికి వదిల్నాడు. ఇంటింటి చేలో మేసి మదము తిరిగుండాది గొడ్డు. ఈ కరువుల్లో ఇదీ ఒకమేలే'' అన్నాడు హనుమంతు.

మదము తిరిగిన దున్నపోతు అనేలకే రాఘవరెడ్డిలో లేని భయమేదో ఒకటి మనసులో మెదిలినాది. వెనకమ్మడే హనుమంతు, వెంగల్రెడ్డి లను పిలిపిచ్చుకున్నాడు..

''ఒరేయ్ మీ యిద్దరికీ ఒకటి జెప్పాలనుకున్నా. మనూళ్లో ఇరవై ఏండ్లనుంచీ ఈరిగాడే గుడ్డ లుతికేది. వానికీ ఏండ్లొచ్చినాయి. వానిమింద భారం పెట్టి మనం దేవర జెయ్యాలంటే నాకేదో అనుమానంగా వుండాది. వేరే సాకలోన్ని తెస్తామంటే ఈరిగాడు ఏడుస్తాడు. ఏం జెయ్యాల్నో మీరే ఆలోచించుకోండి'' అంటూ రాఘవరెడ్డి ఎల్లబారిపోయినాడు.

ఈరిగాడు పుట్టి పెరిగింది ఆ వూళ్లోనే. వాని పేరు వీర నారాయణ. వాల్ల నాయిన కూడా అదే వూరిని నమ్ముకోని గుడ్డలుతికినోడే. ఈరిగాడు మొగపిల్లోడు కావాలని నలగరాడపిల్లోల్లను కన్నాడు. ఐదో కాన్పులో మొగపిల్లోడు పుట్టినాడు. వానికి తోడు కావాలని మల్లా ఆపరేషన్ జేయించుకోలా. దేవుని దయవల్ల మల్లా మొగ పిల్లోడే పుట్టినాడు. ఆడపిల్లోల్లను చదివిచ్చుకోలేదు గానీ మొగపిల్లోల్లు మాత్రం ఫస్టుపారమొకడు, ఐదోతరగతి ఒకడూ చదువుతాండారు.

చిన్నోడి పేరు ఈశ్వరగాడు. వాడంటే ఈరిగా డికి పాణం. కడుపునిండా సారాయి తాగినా ఈరిగా డెప్పుడూ ఈశ్వరగాన్ని మర్చిపోడు. పప్పులు బెల్లమూ పొట్లం కట్టించుకోని, బియ్యపుంటలు చేత పట్టుకోని వానికియ్యాల్సిందే. అందుకే ఈశ్వరగాడికి వాళ్లమ్మకంటే నాయనమింద శానా ప్రాణం. తాగు డుబోతు తండ్రయినా మాటచెబితే ఈశ్వరగాడు మీరేది లేదు. తండ్రి తాగి ఎంత రేత్రి వచ్చినా ఈశ్వర మేలుకొనే వుంటాడు. ఎందుకంటే ఏదో ఒకటి తెచ్చిస్తాడని.

* * *

పతేడూ వుగాదికి ముందొచ్చే ఆదివారం దేవర. పరిస్థితులెట్టున్నా సందడి సందడే. అందరూ చుట్టాల్ను పిల్చుకుంటాండారు. ఆడిబిడ్డల్ను కూడా. మల్లా నాల్రోజులకే ఉగాది వుంది కాబట్టి పెండ్లయిన ఆడపిల్లోలంతా అమ్మగారింటికొచ్చి నారు మొగుండ్లను తోడుకోని.

వూరు వూరంతా ఆడబిడ్డలు అల్లుళ్లా పోతులూ పొట్టేళ్ళతో కళకళలాడతా వుంది. శనివారం రాత్రి గంగమ్మను నిలబెట్టాల. ముందురోజే వెంకట్రా ముడు కుమ్మరోన్ని పురమాయిచ్చివస్తే,ఆసాదోల్లకు వెంగల్రెడ్డి జెప్పివచ్చినాడు. దప్పులోల్లు వుండా



## మిథున్‌తో మేఘనా

మన తెలుగు పిల్ల మేఘనానాయుడు ఈమధ్యనే బెంగాలీ సినిమాలో కూడా అరంగేట్రం చేసింది. 'కూలీ' అన్న ఆ సినిమాలో మిథున్ చక్రవర్తి హీరో. హవస్ సినిమాతో బాలీవుడ్‌లో హాట్ ప్రాపర్టీగా మారినా మేఘనాకు అక్కడ కొత్త పిల్లల తాకిడి ఎక్కువకావడంతో పరభాషా సినిమాలమీదకూడా దృష్టి సారించింది. ప్రాంతీయ చిత్రాల్లో అయితే సొమ్ముకు సొమ్ము పేరుకు పేరు. తెలివైన ఘటం. ఐటం నంబర్లు వచ్చాక ఎవరూ ఎక్కువ రోజులు హాట్ సింబల్ ముద్రను కాపాడుకోలేకపోతున్నారు.దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవడమంటే మరి ఇదే.



రోల్లే. అందుకే వాళ్లకు డబ్బులిచ్చేది లేదు. వాళ్ళందరికీ మదం దిరిగిన దున్నపోతే.

ఇంత జరుగుతున్నాకూడా రాఘవరెడ్డికి సాకలీరిగాని మీద అనుమానమేదో వుండనే వుంది. వాన్లో ఎముకలు తప్ప కండలు లేవు. అనుభవ మున్నా ఒంట్లో కండలుంటేనే చేసేది.

ఆ శుక్రారం రాత్రికి వెంకట్రామున్ని పిలిచ్చి నాడు రాఘవరెడ్డి. ''ఒరే.. వెంకట్రాముడూ! సారాయి పని ఏంజేసినవ్?'' అని అడిగినాడు.

''దానిగురించి భయపడకు మామా! తుర్కపల్లె గుట్టమింద కాంపుసారాయి తయారుజేయిచ్చినా. విప్పపువ్వు వేసిందాన్నేమో ఘుమఘుమాలాడ్తా వుంది. నాలుగు క్యాన్ల సారాయి గొల్లోల్ల రాజా గానింట్లో బెట్టినా'' అని చెప్పినాడు.

సాకలీరిగాని పెండ్లాము సుబ్బులు. పిల్లోల్లను ఆపుచేసుకోని ఊరందరి గుడ్డలు బుధారం రాత్రికే తయారుజేసింది. ఈరిగాడు దేవర పనులమింద బడి ఇంటికే రాడంలా. వానికి సారాయి వుందంటే కన్ను మూతపడదు. రాఘవరెడ్డి భయంతో కొంచెం మన మతిలో వుంటాడు. లేదంటే యాడంటే ఆడ తాగి పడిపోవడమే. ఈరిగానికి పుట్టిన మొగ పిల్లోల్లు మాత్రం తెలివైన్నాకొడుకులు. పొంతలో బెడ్తే పొయిలోకొచ్చే వాళ్ళు. ఆ చిన్నోడు ఈశ్వర గాడు మాత్రం శానా జాచ్చినాయాలు.

* * *

ఊల్లో పిల్లోల్లందరూ గుమికూడాలని సాకలీరి గాంతో వెంకట్రాముడు జెప్పి పంపినాడు. అందరూ మంగళవారం రాత్రికి ఒకచోట గూడినారు.

''ఏమర్రా పిల్లోల్లారా. మీరు అప్పటిమాదిరి అబాపురిగా తిరిగితే కుదరదు. ఈసారి పెద్దపనే పెట్టుకున్నాము. మీరు ఒక పనిమాత్రం అర్జంటుగా జెయ్యాల'' అని అన్నాడు.

''ఏం పని జెయ్యాల్నో జెప్పు. ఇప్పుడే జేస్తాము'' అంటూ ఒకరికొకరు రెట మతంగా అడిగినారు.

''ఏం లేదు. శుక్రారం రాత్రికల్లా మదం తిరిగిన గొడ్డును తెచ్చి కల్లం దొడ్లో గట్టెయ్యాల. లేకుంటే అప్పుటికప్పుడు మనకు అయ్యేపనికాదు. జాగర్త.. అది మనుషుల మిందికి తిరగమల్తాండాది'' అని జెప్పి తన పనికొద్దీ తనెల్లి పోయినాడు.

మీసం మొల్చిన పిల్లనాయాల్లంతా దానికోసం తిరుగుతాండారు. కట్టకింద మూడుబావుల దగ్గిర లస్సా శనక్కాయమల్లో తిని బారెగుంతలో పడి దొర్లుతాంది ఆ దున్నపోతు. వయి సోళ్లను చూసేతలికి బిక్కిరిచూపులు చూసి తోకతో జాడిచ్చింది ఒక్క సారి. అంతే మీసాలు అప్పుడే మొల్చిన మొగపి ల్లోళ్లమింద బురద చుక్కలు చుక్కలు పడింది. చెమట పట్టే దాకా తిప్పింది. అయినా పిల్లోల్లు వదల్లా. దానికి ఆయాస మొచ్చింది. కలబంద నార మోకులు మోరకు కొమ్ములకు తగిలిచ్చి ఈడ్చు కుంటూ వచ్చి ఎట్నోకట తెచ్చి లక్ష్మిరెడ్డి కల్లందొడ్లో చింతచెట్టుకు కట్టేసినారు.

శనివారం రాత్రి తొమ్మిది గంట్లకల్లా గంగమ్మను నిలబెట్టినారు.

ఆడమ్మగారంతా నెత్తికి నీల్లుపోసుకుంటాం డారు. ఆ రాత్రికే గంగమ్మతల్లికి బోనాలు బట్టాల. మట్టికుండకు సున్నంబూసి, పసుముగొమ్ము, తమలపాకు గట్టుకోని వూరు వూరంతా ఆడమ్మగారు బయల్దేరినారు.

ఊల్లో రొండే వీధులు. ఒకటి జెండా మాను వీధి. రెండోది బాలిరెడ్డి వీధి. బోనాలకాడ మేము ముందంటే మేమని ఎప్పుడూ కొట్లాటే. రాఘవరెడ్డి మాత్రం వాల్లనొకర్ని వీల్ల నొకర్ని బోనాలు పట్టనిచ్చాండాడు.

బోనాలు అయిపోయినాయి. తెల్ల వారి గంగమ్మకు టెంకాయలు కొట్టి దండాలు పెట్టుకుంటాండారు అందరూ. ఆదివారం రాత్రికే గంగమ్మ తల్లి ఎల్లబారి పోతాది. శనివారం రాత్రే మదపుగొడ్డుకు యాపమండలు కట్టి ఊరంతా ఊరేగి చ్చాండారు. పదేండ్లలోపు పిల్లోలంతా వూలలు కేకలు వేస్తా దానిచుట్టే తిరుగు తూండారు. దాన్ని ఒకవైపు ఈరిగాడు ఇంకోవైపు ఈరిగాని బామర్ది బట్టుకోని వచ్చాంటే ఈరిగాడు జారతొక్కున్నట్టు నడుస్తాండాడు.

అప్పుడు జూసినాడు రాఘవరెడ్డి ఈరిగాడ్ని. ఇండ్లిండ్లూ తిరిగినాక ఈరి గాడ్ని ఇంటికి పిలిపిచ్చుకున్నాడు. ''ఏమిరా ఈరిగా! ఇప్పుడే తూల్తా నడుచ్చాండావు. అయ్యే పని చానా వుంది. ఏమన్నా అయిందా నాకొడకా

## బ్యూటీ అండ్ బ్రెయిన్

సుష్మితా సేన్ కూడా పాపం ఐటం నెంబర్స్‌కు తయారయిపోతోంది. సుభాష్ ఘయ్ తీస్తున్న కిస్నా సినిమాలో ఆమె సురేష్ ఒబెరాయ్‌తో ఓ పాటలో కనిపిస్తుంది. సినిమాల్లో అందం ఒక్కటే కాదు కాసింత మెదడు కూడా కావాలి. సుష్మిత ఎక్కడ చేసిందో తెలీడంలేదుకానీ చాలా పెద్ద తప్పి దమే చేసింది. ఇన్నేళ్లయినా ఆమె మంచి హిట్ సాధించుకోలేకపోయింది. తనతో పాటే సినిమాల్లోకి వచ్చిన ఐశ్వర్యా రాయ్ అటు సినిమాల్లో, ఇటు వ్యక్తిగత జీవి తంలో కూడా చాలా తెలివైన నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ మధ్యనే ఐషూ పారిశ్రామికవేత్తకూడా అయింది. విద్యుదుత్పత్తి సంస్థ సుజ్లాన్ జైసల్మేర్ వద్ద ఏర్పాటుచేస్తున్న విండ్ పవర్ ప్రాజెక్టులో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టింది. సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిలో పెట్టే పెట్టుబడు లకు ఆదాయపుపన్ను రాయితీలు భారీ ఎత్తున వుంటాయి. ఐషూకు దాదాపుగా 80 శాతం మేర పన్ను రాయితీ లభించినట్టు భోగట్టా. బ్రేవో...



ఈపు దబ్బలు దబ్బలు పగుల్తాది'' అన్నేడు.

ఊరు ఊరంతా గంగమ్మ గుడికాడికి ఎల్లబారి వచ్చినాది. మీసాల వెంకరెడ్డి వారు సొలకాల మిందేసుకుని కండ్లెర్ర జేసి జూచ్చాండాడు పనిబాటలోల్ల వైపు. ఊరు మొత్తం ఏ ఉమ్మడి పనిచే సినా మీసాల ఎంకరెడ్డే ముందుంటాడు. శానా సీరియస్ మనిషి. ఎట్టిపనోల్లను తన్నడంలో తనకు మించినోల్లెవరూ లేరు. కండ్లెప్పుడూ ఎర్రగా వుంటాయి. ఆయన్ను చూస్తే చాలు పిల్లోల్లు ఉచ్చ పోసుకోవాల్సిందే. మదపు గొడ్డును నరికేటప్పుడు కూడా మీసాల ఎంకరెడ్డే పెద్ద. పని వాటం తప్పితే ఈరిగాడి వీపు విమానం మోత మోగుతుంది.

''ఏమిరా డప్పులోల్ల రాంగా! తప్పెట్ల శబ్దం రొంత సన్నగిచ్చినట్టుండాది. నయాల్లారా మూడు పల్లెలకు వినపడాలె మన దేవర డప్పుల శబ్దం'' అంటూ మల్లా ఒకసారి నాటుసారాయి పోసుకోని రమ్మని జెప్పినాడు వెంకరెడ్డి.

సుబ్బారెడ్డి, ఓల్రెడ్డి ఇండ్లు పక్క పక్కనే. రొండిండ్లకు మధ్య పెద్ద సందొకటి వుంది. సందెదురుగానే గంగమ్మ గుడి. ఆ సందులోనే మదపుగొడ్డు జాతర.

మీసాల వెంకరెడ్డి మొకం జూచ్చానే ఈరిగాడు తాగిన సారాయి చెమట రూపంలో బయటకొచ్చాండాది. ''వెంకరెడ్డా! నేను రడీనే సోమీ. మీ పని బాటలోల్లందరినీ ఒకసారి యాండారో జూసుకో'' అంటూ జరయబోయేది దల్చుకుంటాంటే ఈరిగాడికి పాణం నిలబడలా. మదపు గొడ్డును నరికేదే

''ఏమిరా డప్పులోల్ల రాంగా! తప్పెట్ల శబ్దం రొంత సన్నగిచ్చినట్టుండాది. నయాల్లారా మూడు పల్లెలకు వినపడాలె మన దేవర డప్పుల శబ్దం''

మొగానీ మీసాల వెంకరెడ్డి భయం ఎక్కువైంది ఈరిగాడికి.

అందరూ ఓల్రెడ్డి, సుబ్బారెడి మిద్దెలెక్కినారు. మదపుతిరిగిన దున్నపోతును సందులో నిలబెట్టినారు. ఈరిగాడు గనకా ఒక్కటే దెబ్బకు దాని మెడ తెంచలేకపోయినాడా ఇక వాడి పని అయిపోయినట్టే మీసాల ఎంకరెడ్డి చేతిలో. భుజమ్మీద వారు సొలకాల రడీగానే బెట్టుకోని వుండాడు.

రెండు మిద్దెలమిందా ఇసకేచ్చె రాలనంత జనం. కూసాల మిద్దె యాడబడిపోతాదోనని ఓల్రెడ్డి భయం.

''ఈరిగా! నువ్వేమి భయపడకు. ధైర్యంగా వుండు'' అంటూ రాఘవరెడ్డి గుండెనిబ్బరం జెప్పినాడు.

అయినా ఈరిగాడి వల్లంతా చెమటబట్టినాది. ఏదేమైనా దెబ్బల్దినక తప్పదని నిర్ణయించుకున్నాడు.

అందరూ మిద్దెలెక్కినారు. ఈరిగాడి కొడుకు ఈశ్వరగాడూ మిద్దెక్కినాడు. ఎనుకు మల్ల కనపడదని కాల్ల సందున దూరి దూరి మిద్దె మంచు మీద నిలబడుకోనుండాడు. నాకొడుకు వాడు బలే తెలివైనోడు. వాని మొకం జూచ్చే ఏదో చేసేటట్టే కనపడ్తావుండాడు. వాల్ల నాయనంటే వానికి బలే పాణం. రోజూ అద్దురూపాయో రూపాయో కమరకట్లకిచ్చాంటాడని. ఈశ్వరగానికిక్కూడా తెల్సిపోయింది. ఈరిగాడికి దెబ్బలు తప్పవని.

అందరూ సిద్దమై జూచ్చాండారు. వెండిమెరుపు యాటకొడవలి చేతబట్టినాడు ఈరిగాడు. నిమిషానికిరవై సార్లు వెంకరెడ్డి దిక్కే జూచ్చాండాడు.

అందరూ కేకలేస్తాండారు.

యాటకొడవలి పిడికి టవాల జుట్టి ఈరిగాడు దిక్కులు దిక్కులు చూస్తావుండాడు.

మీసాల ఎంకరెడ్డి మాత్రం ఈరిగాడ్ని చూసి గుడ్లురిమినాడు.

ఈరిగాడు యాటకొడవలి పైకెత్తి వేసే లోపే వెంకరెడ్డిమీద పిడుగుపన్నెట్టు ఓ బరువొచ్చి మింద పడింది..

అంతలావు మీసాల వెంకరెడ్డి గుండెదడ బుట్టి కిందబన్నేడు.

ఈరిగాడి పని ఈజీ అయింది. రెండేట్లకు నరికేసినాడు. వెంకటరెడ్డికి ఏం జరిగిందో అర్థంకాలా...

ఈశ్వరగాడ్ని చూస్తే కిందుండాడు. వాడు బలే తెలివైన్నాడుకు. ★


## మీ పెట్టుడు పళ్ళు నాచురల్‌గా లేవా? కాంప్రమైజ్ కావద్దు!!

ప్రతి పది మందిలో నలుగురు కృత్రిమ దంతాలపై ఆధారపడి ఉన్నారని ఓ అంచనా! ఎంతో ఖర్చు చేసి అమర్చిన కృత్రిమ దంతాలు చాలావరకు నిరాశనే మిగిలిస్తున్నాయని 75 శాతం మంది ఫిర్యాదు!

**ఇమిడియట్ డెంచర్లు ఎంతో సౌకర్యం**

పళ్ళు వదులైనప్పుడో లేదా అవి తీసిపెట్టాల్సి వచ్చినప్పుడో మునుపైతే కొన్ని వారాల వరకు ఆగాలనేవారు. కాని ఇప్పుడలా కాదు ఆధునిక దంత వైద్యంలో పళ్ళు పీకిన కొన్ని గంటలలోపే కృత్రిమ దంతాలను అమర్చగలగుతున్నాము. వీటినే ఇమిడియట్ డెంచర్లలంటారు. వీటివల్ల చికిత్స తరువాత బయట తమ పనులు చేసు కోవడానికి ఎటువంటి ఇబ్బంది ఉండదు.

**ట్రయల్ డెంచర్లు తప్పనిసరి !**

చాలాసార్లు పళ్ళు బిగించుకున్న తర్వాత అవి పేషెంటుకు నచ్చవు. పొట్టిగా ఉన్నాయనో లేదా పొడవుగా ఉన్నాయనో, రంగు సరిగా లేదనో సైజు సరిపోలేదనో మనం వంకలు పెడుతుం టాం, దంత వైద్యున్ని నిందిస్తాం. ఇటువంటి సంకట స్థితి నుండి బయట పడాలంటే ఉన్న ఒకే మార్గం ట్రయల్ డెంచర్లు. దంత వైద్యుడు శాస్త్రీయంగా తనకు నచ్చిన విధంగా పళ్ళను అమర్చాలనుకుంటాడు. అది చాలా సార్లు సక్సస్ అయినా ప్రతిసారి డాక్టరుకు నచ్చింది పేషంటుకు నచ్చాలని రూలేమి లేదు. పేషంటు మనసులో తాను ఎట్లా ఉండాలనుకుంటాడో అలా డాక్టరు చెయ్యలేకపోతే తీవ్ర నిరాశకు గురవుతాడు.



ఆధునిక దంత వైద్యం
డా॥ పి.వి. పార్థసారథి,
M.D.S.,F.A.A.C.D. (USA)
కాస్మటిక్ డెంటల్ స్పెషలిస్ట్

**మీ సహకారం ఎంతో అవసరం**

మీరు పళ్ళు పెట్టించుకోవాలనుకున్నప్పుడు వీలైనంత ఎక్కువ ఇన్ఫర్మేషన్ దంత వైద్యుడికి తెలియజేయడం ఎంతో అవసరం. వీలైతే మీ పాత ఫోటోలను (పూర్తిగా పళ్ళున్నప్పుడు) డాక్టరుకు చూపిస్తే మీరు ముందెలా ఉండేవారో దానికి అనుగుణంగా పళ్ళను తయారు చేసే అవకాశముంది. అలాగే మీకు మునుపు జరిగిన చికిత్సా వివరాలను, డెంచర్లను డాక్టరుకు చూపించండి. ఇవి మీ పళ్ళ తయారీలో కీలకపాత్ర వహిస్తాయి.

**మనకు తగ్గట్టుగా పళ్ళుండాలి!!**

మనం కొంత మందికి తయారు చెయ్యబడ్డ పళ్ళను చూస్తే 'పెట్టుడు పళ్ళు'గా చెప్పేయచ్చు. ఎందుకంటే అవి వారి వయసుకు తగ్గట్లు ఉండవు. కృత్రిమ దంతాలను ఓ పద్ధతి ప్రకారం తయారు చేయాలి. గుండ్రంగా ఉన్న ముఖానికి పంటి కొసలు సున్నగాను, కోల ముఖానికి మరోరకంగాను తయారు చేసుకోవాలి.

పెట్టుడు పళ్ళలో కూడా ఆడ, మగలుంటాయి. ఆడవారికి బిగించే పళ్ళైతే సున్నితంగాను, మెరిసే రంగుతోను, పెదవుల ఆకారానికి తగ్గట్టుండాలి. అదే మగ వారికైతే కొంచెం పెద్ద సైజులో దృఢంగా కన్పిస్తూ పంటి కొసలు రాటుతేలినట్టు. కొంత అరిగి నట్టుంచాలి. ఇలా ఒక్కొక్కరికి ఒక్కో విధంగా ముఖానికి నప్పేట్లు చెయ్యగలిగినప్పుడే అమర్చే కృత్రిమ దంతాలు నాచురల్‌గా కన్పిస్తాయి.

**ఇబ్బంది కొన్ని రోజులే!**

మనకు మొదట్నుంచి నోట్లో ఉన్న సహజసిద్ధ దంతాలను తీసేసి ఒక్క రోజులో వేరే పళ్ళు అమర్చగానే అందరూ కాకపోయినా కొంతమంది అసౌకర్యంగా ఫీలవుతారు. ఇది కేవలం ఒకటి రెండు రోజులే! ఎందుకంటే మన ఒరిజినల్ పళ్ళు వంకర గున్న, విరిగున్న, ఎత్తుగున్న అవి తేసేసి వేరే అమర్చే పుడు మాత్రం చక్కగా మనకు కావాల్సిన పద్ధతిలో మార్చుకుంటాం కాబట్టి అవి అలవాటవడానికి ఒకటి రెండు రోజులు పట్టచ్చు. తరువాత ఎంతో సౌకర్యంగా ఉంటాయి. చాలాసార్లు నాచురల్ పళ్ళ కంటే కృత్రిమ దంతాలే ఎంతో అందంగా, ఆకర్షణీయంగా, దృఢంగా కూడ ఉంటాయి!!!

పార్థ ఉచిత దంత వైద్యశాల
& రీసర్చి సెంటర్
600/44/77, పెద్దకాపు లే ఔట్, శ్రీనివాసం కాటేజీ ఎదురుగా, తిరుపతి. ఫోన్: 0877-2250555, 2250105